## మత సామరస్యానికి ప్రతీక.. గ్యార్వీ

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్, నవంబర్ 14 : గ్యార్వీ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొదంపల్లిలో మహబూబ్‌షాన్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మండలంలోని చిన్నరేవల్లి గ్రామానికి కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీజీసీఈసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, జగన్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసారావు, కార్మిక విభాగం మండలాధ్యక్షుడు యాదయ్య, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు ప్రకాశ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బాలయ్య, వర్కింగ్ మండలాధ్యక్షుడు బాలూనాయక్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, రవిజాదవ్, రామస్వామి, అరుణ్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, శశికాంత్‌రెడ్డి, శివానందరెడ్డి, గణేశ్‌గౌడ్, చంద్రమౌళి, వెంకట్రాములు గౌడ్, లతీఫ్, నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

బాలానగర్, నవంబర్ 14 : జడ్చర్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆ పార్టీ వర్కింగ్ మండలాధ్యక్షుడు బాలూనాయక్ అన్నారు. మంగళవారం గౌతాపూర్, బోడజానంపేట గ్రామ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటే వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బాలయ్య, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్ నాయక్, సర్పంచ్ రమేశ్, ఉప సర్పంచ్ మణి, రాజేందర్, శ్రీనివాసులు, సాయిలు, సుధాకర్ ఉన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపు మనందరి బాధ్యత

రాజాపూర్, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం మన అందరి బాధ్యత అని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేకే ప్యాలెస్‌లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన బతుకులు బాగుకోసం నిరంతరం శ్రమించే లక్ష్మారెడ్డిని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, నాన్‌చెరువుతండా మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు, ఖానాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు వారి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, సర్పంచులు రాఘవేందర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీశైలం, నారాయణరెడ్డి, కృష్ణయ్య, తిరుపతయ్య, మల్లేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## గులాబీ పార్టీలో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన ఇబ్రహీంపల్లి గ్రామస్తులు

రాజాపూర్, నవంబర్ 14 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ మనకు మునపటి కష్టాలను కొని తెచ్చుకునట్లేనని ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపల్లిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 70 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలు, యువకులు అభిమన్యురెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ పార్టీకి ప్రతిఒక్కరూ మద్దతుగా నిలిచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

# ఊపందుకున్న ప్రచార పర్వం



మిడ్జిల్‌లో ప్రచారం చేస్తున్న స్వరణ్‌రెడ్డి



జడ్చర్లటౌన్ : 25వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ లత

- బీఆర్‌ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన
- కారు గుర్తుకే ఓటేస్తామంటున్న జనం

జడ్చర్లటౌన్, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్‌ఎస్ ప్రచారం విస్తృతగా కొనసాగుతున్నది. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వస్పందన లభిస్తున్నది. కారు గుర్తుకే ఓటేసి మరొసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామని ప్రజలు భరోసానిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో కౌన్సిలర్ లత ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే 6వ వార్డులో కౌన్సిలర్ రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. 22వ వార్డులో కౌన్సిలర్ శ్రీశైలమ్మ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మరొసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవిశంకర్, మురళి, రహమాన్, రేణుక, లక్ష్మయ్య, శ్రీను, అనసూయ, పార్వతమ్మ, పాల్గొన్నారు.



బాలానగర్ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

జడ్చర్ల, నవంబర్ 14 : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి, స్టేషన్‌తండా, మర్రిచెట్టుతండా, బూర్గుపల్లి, కిష్టారం, పెద్దతండా, చర్లపల్లి, మాచారం తదితర గ్రామాల్లో మంగళవారం సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జడ్చర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత లక్ష్మారెడ్డిది అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, లక్ష్మారెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో సర్పంచులు ప్రణిల్‌చందర్, రవీందర్‌రెడ్డి, కృష్ణకుమార్, రామకృష్ణారెడ్డి, రవిరాథోడ్, ముడా డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, గోపాల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 14 : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నది. బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మంగళవారం ఇంటింటికీ తిరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేతిరెడ్డిపల్లిలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ రాంరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు నర్సింహులు, గణేశ్‌గౌడ్, నాగేందర్‌నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, నవంబర్ 14 : తండ్రి గెలుపులో నేను సైతం అంటూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి మిడ్జిల్ మండలంలో మంగళవారం లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు రాణిపేట్, కొత్తపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించాడు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, బాలు, నిరంజన్, బంగారు, బీమ్‌రాజ్, రాజు, అంజి, ప్రసాద్, నవీన్ చారి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



జడ్చర్ల : మర్రిచెట్టుతండాలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి

## ఘనంగా బాలల దినోత్సవం

జడ్చర్లటౌన్/రాజాపూర్/నవాబ్‌పేట, నవంబర్ 14 : బాలల దినోత్సవం సందర్భంగా సంస్కారభారతి ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే జనతా సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో పాతబజార్ ఎర్రసత్యం ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పలకలు, బలపాలను పంపిణీ చేశారు. అలాగే రాజాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం బాలాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు అనంద ఉత్సవాలతో అటపాటలతో గడిపారు. పాఠశాలలో అటల పోటీలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నవాబ్‌పేట మండల కేంద్రంలోని చాణక్య పాఠశాలతోపాటు ఇప్పటూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగానే విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్కారభారతి సభ్యులు గోనెల రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, జనతా సోషల్ సర్వీస్ సంస్థ సభ్యులు, హెచ్‌ఎం సంధ్యారాణి, అజీజ్, రవికుమార్, రోజారాణి, పాఠశాల డైరెక్టర్లు సునీల్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ల విత్‌డ్రా

- నేడు విత్‌డ్రాకు చివరి రోజు
- 17 మంది అభ్యర్థులు బరిలో ఉంటే అదనపు బీయూసీ
- మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు విత్‌డ్రా చేసుకునే అవకాశం

మహబూబ్‌నగర్, నవంబర్ 14 : ఎన్నికల హడాహుడి మరింత వెడెక్కుతున్నది. ఇప్పటికే నామినేషన్ల పర్వంతోపాటు స్క్రూట్నీ ప్రక్రియ ముగిసిన విషయం విధితమే. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురి కావడం జరిగింది. మిగిలిన 19 మందిలో ఇద్దరూ అభ్యర్థులు ఎం. శ్రీనివాసులు స్వతంత్ర్య, కామారం ఎల్లప్ప, యుగ తులసి పార్టీ అభ్యర్థులు స్వచ్ఛందంగా తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు.

### 17 మంది బరిలో ఉంటే..

ఒక బీయూసీలో 15 మంది అభ్యర్థులకు ఓటు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఒక్క అభ్యర్థి బరిలో అధికంగా ఉన్న అదనపు బీయూసీ ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుంది. బుధవారం విత్‌డ్రా చేసుకునేందుకు చివరి అవకాశం ఉండడంతో మరింత మంది అభ్యర్థులు నామినేషన్లను విత్‌డ్రా చేసుకునే అవకాశాలు ఉన్నాయి. 15 మంది అభ్యర్థుల కంటే తక్కువగా మంది బరిలో ఉంటే ఒకే బీయూసీతో ఎన్నికల ప్రక్రియ జరిగే అవకాశం ఉంటుంది. అదనపు బీయూసీ అవసరమా? లేదా ? అనే సమాచారం నేడు మధ్యాహ్నం 3 గంటల వరకు తెలియనున్నది.